# రోశయ్య సేవలు చిరస్మరణీయం

## తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ

- మహాసభ అధ్యక్షుడిగా చేసిన కృషి అనిర్వచనీయం
- తమిళనాడు గవర్నర్‌గా, రాష్ట్ర ఆర్థిక మంత్రిగా అందించిన సేవలు అజరామరం
- హైదరాబాద్‌లో మహాసభ కార్యాలయంలో ఘనంగా కొణిజేటి రోశయ్య జయంతి
- పాల్గొన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దారా రమేష్



**కొత్తగూడెం, జూలై04(కెరటం ప్రతినిధి)**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కి.శే. కొణిజేటి రోశయ్య సేవలు చిరస్మరణీయమని, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడిగా సంఘం బలోపేతానికి చేసిన కృషి అనిర్వచనీయమని, తమిళనాడు గవర్నర్‌గా, రాష్ట్ర ఆర్థిక మంత్రిగా అందించిన సేవలు అజరామరమని, ఆయన చేసిన అభివృద్ధి చరిత్రలో నిలిచిపోతాయని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ కొనియాడారు.



ఆర్యవైశ్య ముద్దుబిడ్డ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కీర్తిశేషులు కొణిజేటి రోశయ్య 91 జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం హైదరాబా ద్‌లోని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యాల యంలో అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అమరవాది లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. తమిళనాడు గవర్నర్‌గా, రాష్ట్ర ఆర్థిక మంత్రిగా, మహాసభ అధ్యక్షుడిగా రోశయ్య అందించిన సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహాసభ కోశాధికారి కొండ్లే మల్లికార్జున్, వాసవి సత్ర సముదాయ ఛైర్మన్ దేవకి వెంకటేశ్వర్లు, మహిళాసంఘ రాష్ట్ర అధ్యక్షురాలు ఉప్పలశారద,యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఇరుకుళ్ల రామకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆగిరి వెంకటేష్ రాష్ట్ మహాసభ కార్యవర్గ సభ్యులు పెండ్యాల విజయభాస్కర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దారా రమేష్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు వనమా సూరి, వనమా విశ్వేశ్వరరావు, చారుగొండ్ల నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర విద్యా శాఖ మంత్రిని బర్తరఫ్ చేయాలి

- ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్ డిమాండ్
- నీట్ పేపర్ లీకేజ్‌ను నిరసిస్తూ విద్యార్థి సంఘాల ఆందోళన

**కొత్తగూడెం, జూలై04(కెరటం ప్రతినిధి)**

ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ ఇచ్చిన పిలుపు మేరకు నీట్ పేపర్ లీకేజ్ ను నిరసిస్తూ విద్యాసంస్థల బందు పిలుపులో భాగంగా గురువారం భద్రాద్రి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలు బంద్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అజ్మీర సురేష్ నాయక్ మాట్లాడుతు ఇకనైనా కేంద్ర ప్రభుత్వం నీట్ ఎగ్జాం రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని అదేవిధంగా పేపర్ లీకులకు కారణమైన(ఎన్టిఏ) సంస్థను రద్దు చేసి తక్షణమే విద్యాశాఖ మంత్రిని బర్తరఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుండా మరోసారి విద్యార్థి లోకాన్ని ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యు.ఐ నాయకులు నరాల రాజేష్, లావుడియా గౌతమ్, లావుడియా శశివర్ధన్, మోహిన్, షాను, మాలిక్ దీపక్, సద్దాం, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రయివేటికరణకు వ్యతిరేకంగా దద్దరిల్లిన సింగరేణి

- కొత్తగూడెం ఏరియాలోని జి.ఎం ఆఫీస్ ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో ధర్నా
- తెలంగాణలో ఉన్న బొగ్గు బ్లాకులను సింగరేణి కంపెనీకి మాత్రమే అప్పగించాలి
- సింగరేణిలో ప్రైవేటీకరణను నిలిపివేయాలి
- ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్

**కొత్తగూడెం, జూలై04(కెరటం ప్రతినిధి)**

సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని జి.ఎం ఆఫీస్ నందు ఐఎన్‌టియూసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో గురువారం ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియాలోని మైన్స్, ఓపెన్ కాస్ట్, డిపార్ట్మెంట్లలోని ఉద్యోగులు, ఐఎన్టియూసి నాయకులు, కార్యకర్తలు, డిఎల్ఆర్ కార్మికులు, కొత్తగూడెం ఏరియాలోని జిఎం ఆఫీస్ నందు భారీ సంఖ్యలో పాల్గొని, జనరల్ మేనేజర్‌కు మెమొరండం ఇవ్వడం జరిగింది. తెలంగాణలో ఉన్న బొగ్గు బ్లాకులను సింగరేణి కంపెనీకి మాత్రమే అప్పగించాలని, 2015 ఎం.ఎం.డి.ఆర్ చట్టంలో పొందుపరిచిన 17ఏ ప్రకారం ప్రభుత్వ రంగ సంస్థలకే బొగ్గు గనులను ఇవ్వాలని, సింగరేణిలో ప్రైవేటీకరణను నిలిపివేయాలని, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన బొగ్గు బ్లాకుల వేలం పాటల్లో పొందుపరిచిన మంచిర్యాల జిల్లాలోని శ్రావణ్ పల్లి బ్లాకును సింగరేణికె అప్పగించాలని, కొన్ని దశాబ్దాలుగా లాభాలను గడిస్తున్న సింగరేణి కంపెనీకి వేలం లేకుండా బొగ్గు




బ్లాకులను అప్పగించినచో సింగరేణి కార్మికులు, అధికారులు కష్టపడి 2030 నాటికి 100 మిలియన్ టన్నుల నిర్దేశిత లక్ష్యం నెరవేరుతుందని, బొగ్గు బావులను ప్రైవేటీకరణ చేయవద్దని, కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను, చట్టాలను, వెంటనే నిలుపుదల చేయాలని, బొగ్గు బావులను సింగరేణి సంస్థకే ఇచ్చే విధంగా చూడాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఫిట్ కార్యదర్శిలు చిలక రాజయ్య, గోపు కుమార స్వామి, ఎం.డి.సత్తార్ పాష, మోహన్ రెడ్డి, శనిగరపు కుమార్, కే.నట్రాజ్, రామారావు, గాజి బాలాజీ, నాగేశ్వరరావు, శంకర్ బాబు, కోటేశ్వరరావు, సాగర్, బ్రాంచి కార్యదర్శులు బట్టి విక్రమార్క, క్రాంతి కుమార్, అశోక్, విప్లవ రెడ్డి,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఐమాన్,జల్లికిరణ్, సమ్మయ్య, పోచం శ్రీనివాస్, కోటి, లక్ష్మణరావు, కలవల శ్రీనివాస్, రిషికేష్, కొప్పుల కుమార్, వై రవి, నాగ మోహన్, కృష్ణ, బి.గోపాల్, కిరణ్ కుమార్, కొమురయ్య గలవల శీన్ను, చందులాల్, శ్రీమన్నారాయణ,సవిర్, ఉమేష్, సంపత్ రావు, నరసింహారావు, శ్రీనివాస్, మంతెన నరసింహారావు,స్వామి, ప్రకాష్, రాజు, నరేష్, శ్రీనివాస్, మల్లికార్జున్, క్రాంతి కుమార్, ప్రేమ్, బాబుదిన్, లెనిన్, మంద శ్రీనివాస్, రమేష్ బాబు, లెనిన్ బాబు, అమర్ లాల్, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.